సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 8 డిసెంబర్ 2024 పేజీలు 8

## హోరా హోరీగా కొల్లు ఫౌండేషన్ క్రికెట్ టోర్నీ




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో కొల్లు ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ హోరా హోరీగా సాగుతోంది. నోబుల్ కాలేజీ గ్రౌండ్లో నిర్వహించిన టోర్నీలో తొలి మ్యాచ్ గిలకలదిండి వర్సెస్ పెదపట్నం మధ్య జరిగింది. తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేసిన గిలకలదిండి టీం 57 పరుగులకు 9.5 ఓవర్లలో ఆల్ ఔట్ అవ్వగా రెండో ఇన్నింగ్స్‌లో పెదపట్నం టీం

మిగతా 2లో...

# క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి పరచండి



- ప్రతి నియోజకవర్గంలో కనీసం రెండు ఫుట్ కోర్టులు ఏర్పాటు
- కేంద్రం నుండి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తప్పకుండా సహకరిస్తాం
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్
- తూర్పు ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించండి
- తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు
- ప్రజల క్షేమానికి, నగరాభివృద్ధికి విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుంది
- వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా నగరంలో క్రీడా ప్రాంగణాలు అభివృద్ధి పరిచి, క్రీడాకారులకు మంచి అవకాశం కల్పించాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. తూర్పు నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలపై పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, శాఖదిపతులతో శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నగరంలో

మిగతా 2లో



## మత్స్యకారుల సమగ్రాభివృద్ధికి కృషి

- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ
- అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావుకు ఘన సన్మానం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మత్స్యకారుల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మాజీ ఎంపీ, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు ఆత్మీయ అభినందన సభ శుక్రవారం రాత్రి అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

మిగతా 2లో...

### తల్లిదండ్రులు తమ పిల్లలకు

## ఆదర్శంగా నిలవాలి




- డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతాం
- త్వరలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు
- రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు ఉపాధ్యాయుల అనుసంధానంతో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకే మెగా పేరెంట్స్ డే ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక మున్సిపల్ గర్ల్స్ పార్క్ హై స్కూల్‌లో శనివారం మెగా పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ ఆర్యోక్తి, తల్లిదండ్రులు మనకు జన్మనివ్వగా, సమాజంలో నడుచుకునే విధానం, విద్య నేర్పేది ఉపాధ్యాయులు, మన

7



## చక్కగా చదువుకోండి

- మత్తు పదార్థాలకు అలవాటు చేసుకోవద్దు
- సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు తెలపండి
- ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా శనివారం మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏ.కే.టి.పి.ఎం. ప్రభుత్వ పాఠశాలలో

మిగతా 2లో...

# క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి పరచండి

(మొదటిపేజీ తరువాయి)




క్రీడా ప్రాంగణలను అభివృద్ధి పరచాలని, ప్రతి నియోజకవర్గంలో కనీసం రెండు ఫుట్ కోట్లను ఏర్పాటు చేయాలని, నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము తప్పకుండా సహకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు ఆ నియోజకవర్గంలో గల కొండ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగు నీటి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కృష్ణలంక కరకట్ట, వీధి వ్యాపారస్తుల సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్రజల క్షేమానికి, అభివృద్ధి కార్యక్రమాలకు విజయవాడ నగరపాలక సంస్థ ఎప్పుడూ తోడు ఉంటుందని, ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు తెలిపిన సమస్యలను అధికారులు వెంటనే స్పందించి, తగు చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, చీఫ్ సిటీ ప్లానర్ జీ వి జి ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజనా, సూపరింటెంటింగ్ ఇంజనీర్స్ పి సత్యనారాయణ, పి సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమగ్రాభివృద్ధికి కృషి



(మొదటిపేజీ తరువాయి)

మైదానంలో జరిగింది. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభకు రాష్ట్ర నలుమూలల నుంచి అతిథులు తరలి వచ్చి పాపారావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు నిరూపించు కుంటే ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని నిరూపించిన నాయకుడు పాపారావు అన్నారు. బీసీ సామాజిక వర్గాలు రాజకీయాల్లోకి వచ్చారంటే అందుకు ఎన్టీఆర్ ప్రధమ కారకులు అన్నారు. ఎన్టీఆర్ బాటలో పయనిస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సహకారం అందిస్తున్నారన్నారు. వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ వైసీపీ పాలనలో సర్పంచుల సమస్యలపై పాపారావు గళమెత్తి పోరాటం చేశారన్నారు. బలహీన వర్గాలు రాష్ట్రానికి వెన్నెముక అని నమ్మే నాయకుడు చంద్రబాబు అని, బలహీన వర్గాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ విప్, నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారులను నష్టపరిచే జీఓ 217 రద్దుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోరాటం చేసి మత్స్యకారులకు అండగా నిలిచారన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పాపారావు ఆధ్వర్యంలో మత్స్యకారుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేస్తామన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రం స్వర్ణఆంధ్రప్రదేశ్ గా మారుతుందన్నారు.

ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ తీర ప్రాంత మత్స్యకారులకు న్యాయం చేయాలనే నినాదంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు.

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దివిసీమ ఉప్పెన మృతుల్లో 90 శాతం మంది మత్స్యకారులే అన్నారు. ప్రకృతి విపత్తులు వచ్చిన ప్రతిసారి నష్టపోతున్న మత్స్యకారుల ఆర్ధిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ మాట్లాడుతూ నమ్మిన పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తే గుర్తింపు లభిస్తుందని చెప్పేందుకు పాపారావు, తాను ఉదాహరణ అన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ బీసీల ఆర్ధిక సామాజిక రాజకీయ ప్రగతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

కడప జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొణిరెడ్డి శివ చంద్రారెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో తమకు జరిగిన అవమానాలు తట్టుకోలేక వైసీపీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. వైసీపీ పాలనలో గ్రామ పంచాయతీలకు నిధులు – విధులు లేకుండా నిర్వీర్యం చేసిన తీరుపై పాపారావు రాజీలేని పోరాటం చేశారన్నారు. న్యూఢిల్లీ అఖిల భారత పంచాయతీ పరిషత్ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ సర్పంచుల సమస్యలపై పాపారావు వైసీపీ పాలనలో రాజీలేని పోరాటం చేశారన్నారు.

జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్ మాట్లాడుతూ అనేక ఉద్యమాల్లో లాఠీ దెబ్బలు తిని పాపారావు సాగించిన పోరాట ఫలితంగానే పాపారావుకు గుర్తింపు వచ్చిందన్నారు. బీజేపీ నాయకులు, ఖాదీ బోర్డు మాజీ ఛైర్మన్ చంద్రమౌళి మాట్లాడుతూ సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాని మోడీ గత ప్రభుత్వంలో అనేక పథకాలు ఇస్తే క్షేత్ర స్థాయికి తీసుకెళ్లకుండా అన్యాయం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు కేంద్రం ఇచ్చే సంక్షేమ పథకాలు అన్ని సమర్ధవంతంగా అమలు చేస్తామన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య మాట్లాడుతూ ఎన్.డీ.యే ప్రభుత్వం అగ్నికుల క్షత్రియుల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జి బండి రామకృష్ణ, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ, జనసేన, బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## (మొదటిపేజీ తరువాయి)



### హోరా హోరీగా కొల్లు ఫౌండేషన్ క్రికెట్ టోర్నీ

7.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేసి నాలుగు వికెట్ల తేడాతో గెలుపొందింది. రెండో మ్యాచ్ ఆర్‌సిబి వర్సెస్ పార్ట్ టైం ప్లేయర్స్ మధ్య మ్యాచ్ జరగగా.. తొలి ఇన్నింగ్స్ ఆర్‌సిబి 10 ఓవర్లకు 120 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్ దిగిన పార్ట్ టైం ప్లేయర్స్ టీం 9 ఓవర్లలో 35 పరుగులకు ఆల్ అవుట్ అవ్వగా ఆర్‌సిబి టీం 84 పరుగులతో విజయం విజయం సాధించింది. మూడో మ్యాచ్ 11 స్టార్స్, హుస్సేన్ లెవెన్స్ మధ్య మ్యాచ్ జరిగింది. తొలి ఇన్నింగ్స్ లో 11 స్టార్స్ 10 ఓవర్లకు 75 పరుగులు చేయగా రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేసిన హుస్సేన్ లెవెన్స్ టీం 6.3 ఓవర్లలో 2 వికెట్లు నష్టపోయి 76 పరుగులు చేసి విజయం సాధించింది. నాలుగో మ్యాచ్ మామా 11, డీడీపీ సోల్జర్స్ మధ్య మ్యాచ్ జరిగింది. తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేసిన డీడీపీ సోల్జర్స్ 10 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 83 పరుగులు చేయగా.. మామా 11 టీం 8 వికెట్లు కోల్పోయి 59 పరుగులకు ఆల్ అవుట్ అవ్వగా డీడీపీ సోల్జర్స్ టీం 24 పరుగులతో విజయం సాధించింది.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

**ప్రతి ఒక్కరికీ తోడుగా ఉంటానని మంత్రి కొల్లు రవీంద్ర హామీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న వారికి అనుక్షణం అండగా ఉంటానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని మంత్రి నివాసంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల్ని అందించారు. పేదలకు, ఆర్ధికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గత ఐదు సంవత్సరాల పాటు ముఖ్యమంత్రి సహాయ నిధిని నిర్వీర్యం చేశారన్నారు. ఎవరికి ఎప్పుడు ఎక్కడ ఎలాంటి సాయం కావాలన్నా తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. చెక్కులు అందుకున్న వారు.. జన్ను నారాయణమ్మ రూ.40 వేలు, తుమ్మల సత్యన్నారాయణ రూ.57 వేలు, హాలీ మున్నీషా రూ.1.50 లక్షలు, షేక్ మున్వర్ రూ.30 వేలు, మిస్కిన్ రూ.42 వేలు, ఇక్కుర్తి సాయి బాబు రూ.92 వేలు, నర్జిష్ ఫాతిమా రూ.30 వేలు, చిట్టజల్లు రాజశేఖర్ రావు రూ.1.58 లక్షలు, తమటం శ్రావణి రూ.37, పెడిరింగ ధనెమ్మ రూ.60, జడ్డు వెంకటేశ్వరరావు రూ.30 వేలు, విశ్వనాథపతి రోహిత్ రూ.60 వేలు, శ్రీరాం నాగబాబు రూ.1.66 లక్షలు, గౌర సుబ్బలక్ష్మి రూ.51 వేలు, మద్దుల లక్ష్మి రూ.1.08 లక్షలు, ఎం.జహిరుద్దీన్ రూ.37 వేలు, కొల్లు చిన్ని రూ.82

# చక్కగా చదువుకోండి...

**ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు**




(మొదటిపేజీ తరువాయి)

నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్‌లో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు డ్రగ్స్ మొదలగు మత్తుపదార్ధాల వలన కలిగే అనర్ధాల గురించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు మాట్లాడుతూ ఇలా ఈరోజు ప్రభుత్వ పాఠశాలకు రావడంచాలా ఆనందంగా ఉంది. మేము కూడా ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవడం జరిగిందని, ఇదే స్కూల్ పదవ తరగతి వరకు చదువుకుని ఇప్పుడు ఒక స్టార్టప్ కంపెనీ ఏర్పాటు చేసి చాలా మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చారు అలాగా ప్రతి ఒక్క విద్యార్థి అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని చక్కగా చదువుకోవాలని తెలియజేసారు. ఇది చాలా మంచి స్కూలు సుమారు 1600 మంది వరకు విద్యార్థులు ఈ స్కూల్ నుంచి చదువుకుంటున్నారని ప్రతి సంవత్సరం మంచి మంచి స్టేట్ ర్యాంకులు వస్తాయని తెలిసింది, దీనిలో భాగంగా ప్రభుత్వం వారు తలపెట్టిన ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో భాగంగా పోలీస్ వారి తరుపున అవగాహన కల్పించడానికి వచ్చినట్లు, విద్యార్థులు ఎవరు కూడా గంజాయి వంటి మత్తు పదార్ధాలకు అలవాటు చేసుకోకూడదని, ఎవరికైనా గంజాయి, డ్రగ్స్ మొదలగు మత్తుపదార్ధాల సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని, దగ్గరలోని పోలీస్ వారికి గాని తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు ఇబ్బంది పడకుండా పోలీస్ బీట్లను కూడా ఏర్పాటు చేయడంతోపాటు విరివిగా బీట్లను ఏర్పాటు చేసి ఈ పాఠశాల పరిసర ప్రాంతాల్లో చక్కటి వాతావరణం ఉండేలా చూస్తామని తెలిపారు. ఈ స్కూల్ కి పోలీస్ తరుపున కావాల్సిన మౌలిక వసతులను సమకూర్చడానికి ఎల్లవేళలా ముందున్నామని తెలియజేసారు. అదేవిధంగా ఈ మధ్య కాలంలో జరుగుతున్న డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాలు, సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయి, తీసుకునే జాగ్రత్తలు గురుంచి, మానవ అక్రమ రవాణా, పోక్సో యాక్ట్ గురించి, డైయల్ 100, 112, సైబర్ సిటిజన్ యాప్, ఎల్.హెచ్.ఎం. ఎస్ యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం అనే విషయాల గురించి, మహిళా సంబంధిత నేరాలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....... తల్లిదండ్రులకు తమ తమ పిల్లల గురించి తెలుసుకోవడానికి ఈ టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ చాలా ఉపయోగపడుతుందని, భవిష్యత్ తరాల్లో పిల్లలు ఏం అవ్వాలనుకుంటున్నారనేది తల్లిదండ్రుల కంటే టీచర్స్ కి ఎక్కువ తెలుస్తుంది కాబట్టి ఇటువంటి మీటింగ్స్ తరచుగా జరుగుతూ ఉండాలని, అదేవిధంగా ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందని ఇంకా ఎక్కువగా ఇటువంటి సైబర్ నేరాలపై అవగాహన కల్పించి ఏ ఒక్కరు కూడా సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

# విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలి

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**కంచికచర్ల డిసెంబర్ 7 మేజర్ న్యూస్ :** విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆకాంక్షించారు. పరిటాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ విద్యార్థులు ఆడుతూ పాడుతూ ఆనందంగా చదువుకోవాలి అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దటం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి బాధ్యతని అన్నారు. విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రుల ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం కూడా నేర్పించాలని ఆమె సూచించారు. పాఠశాల లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి తల్లిదండ్రులు భారీగా విచ్చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పంపిన సందేశాన్ని ఎమ్మెల్యే సౌమ్య చదివి వినిపించారు విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి దానికి అనుగుణంగా వారిని ప్రోత్సహించాలని కోరారు. ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారిని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అప్పుడే సత్ఫలితా సాధిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపరిచి మరింత నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్చించు కునేందుకు పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు చెడు నడతలకు బానిసల అవ్వద్దని ఆమె సూచించారు. ఈ సమావేశ నికి మండల టీడీపీ అధ్యక్షులు కోగంటి బాబు, ఐపీఎస్ అధికారి మనీష్ రెడ్డి, ఏసిపి ఏబీజీ తిలక్, రూరల్ సీఐ చౌహాన్, ఎస్సై బి.రాజు, ఎంఈఓ బాలాజీ, ఎంపీడీవో లక్ష్మి కుమారి, ఎమ్మార్వో జాహ్నవి, ప్రధానోపాధ్యాయులు శర్మ తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల చరిత్ర కలిగిన అవనిగడ్డ హైస్కూల్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వందేళ్ల చరిత్ర కలిగిన అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అనేక రంగాలకు నిష్ణాతులను అందించిందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను చదువుకున్న ఈ పాఠశాల మహోన్నత స్థాయి చరిత్ర కలిగి ఉందన్నారు. ప్రముఖ అణు శాస్త్రవేత్త మైనేని హరిప్రసాద్, సినీ నటుడు కోట శ్రీనివాసరావు, సుప్రసిద్ధ గాయకుడు ఎల్.వీ.గంగాధరశాస్త్రి, అచ్చ తెలుగు అవధాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ ఇదే పాఠశాలలో చదువుకున్నారని తెలిపారు. రాష్ట్రానికి నలుగురు మంత్రులను అందించిన ఘనత కూడా ఈ పాఠశాల కే దక్కుతుందన్నారు. తన తండ్రి మండలి వెంకట కృష్ణారావు, సింహాద్రి సత్యనారాయణ, తాను, అంబటి రాంబాబు ఇదే పాఠశాలలో చదువుకుని రాష్ట్ర మంత్రులైనట్లు తెలిపారు. అత్యుత్తమ విద్యా విధానంతో, అంకితభావం కలిగిన ఉపాధ్యాయుల పట్ల భయ భక్తులతో తామంతా క్రమశిక్షణతో ఎదిగేందుకు ఈ పాఠశాల బాటలు వేసిందన్నారు. చదువుకునే రోజుల్లో ఇక్కడి గ్రంథాలయ మంటే తనకు అత్యంత ఇష్ట మన్నారు. గ్రంథాలయం విద్యార్థులకు సాహిత్యం, తత్వ శాస్త్రం, చరిత్ర, సాంఘిక శాస్త్రం, కవితల పై సంపూర్ణ అవగాహన ఇస్తుందన్నారు. ప్రతి విద్యార్థి పఠనాసక్తి పెంచుకుని గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డల ప్రవర్తన పట్ల పరిశీలన, విద్యా పురోగతిపై పర్యవేక్షణ బాధ్యత వహించాలన్నారు. గంజాయి వంటి దురలవాట్లు, చెడు స్నేహాల బారిన పిల్లలు పడకుండా తల్లిదండ్రులు నియంత్రించాలన్నారు. విద్యార్థులు వ్యక్తిత్వాన్ని కాపాడుకుని ప్రతిభతో ఎదగాలన్నారు. ఈ సందర్భంగా విద్యా, క్రీడా విషయక విజేతలకు ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతులు అందచేశారు. అనంతరం తను చిన్ననాడు చదువుకున్న తరగతి గదులను, తనకు ఇష్టమైన గ్రంథాలయ గదిని, చిన్ననాటి బడి గంట స్థంభాన్ని తిలకించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి వారిని ప్రోత్సహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, తహసీల్దార్ నాగ మల్లేశ్వరరావు, ఎంపీడీఓ మరియా దేవీ, వైస్ ఎంపీపీ దిడ్ల కిరణ్, ఎంఈఓ శివ శంకరరావు, ఎంఈఓ-2 అన్నపరెడ్డి పిచ్చియ్య, ఎస్.ఎస్.ఏ ఏ.ఎం.ఓ శ్యాం రెడ్డౌతు సుందర్, హెచ్ఎం జీ.ఎన్.బీ.గోపాల్, పాఠశాల చైర్మన్ మద్దాల మణిబాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





## సబ్ ట్రెజరీ కంప్యూటర్ ఆపరేటర్ రాణా ప్రతాప్ హఠాన్మరణం

### నివాళులర్పించిన గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ సబ్ ట్రెజరీ కంప్యూటర్ ఆపరేటర్ సైకం రాణా ప్రతాప్ (48) శుక్రవారం రాత్రి 1-గంటకు మచిలీపట్నం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో గుండె పోటుతో మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శనివారం అవనిగడ్డ స్వగృహంలో ఉన్న ఆయన భౌతికకాయాన్ని రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర అగ్ని కుల క్షత్రియుల వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ఆంధ్ర ప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడు రాణా ప్రతాప్ 2006 నుంచి 2009 వరకు జాతీయ మత్స్యకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర విభాగం కార్య దర్శిగా వ్యవహరించారు మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో మత్స్యకార సంఘాల రాష్ట్ర నాయకులు కొక్కిలిగడ్డ నాగ రమేష్, కర్రి కృష్ణమూర్తి, ఏపిఎస్ ఆర్టీసీ అవనిగడ్డ డిపో మేనేజర్ కొక్కిలిగడ్డ హనుమంతరావు, కోల బాలాజీ లు ఉన్నారు.

## భాస్కర్ రావు కుటుంబ సభ్యులకు విక్కుర్తి పరామర్శ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ రెండవ వార్డు చెందిన దేవనబోయిన భాస్కరరావు ఇటీవల గుండెపోటుతో మరణించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ శనివారం వారి నివాసానికి వెళ్లి కుమారుడు ఉమా మాస్టర్ ని వారి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి రామర్శించారు. ఆయనతో పాటు పులిగడ్డ చంద్ర, రేపల్లె ఈశ్వరరావు, విక్కుర్తి రాంబాబు, బర్మా శ్రీనివాస్ ల తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సాయి కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగు యువత నాయకుడు సాయికృష్ణ ను శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ పరామర్శించారు అవనిగడ్డ మండల తెలుగు యువత నాయకుడు సాయి కృష్ణ శనివారం బుద్ధ ప్రసాద్ పరామర్శించారు. సాయికృష్ణ నాయనమ్మ రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మండలి సాయి నివాసానికి వెళ్లి రాజేశ్వరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆమె కుమారులైన శివప్రసాద్ నాగేశ్వరావు లను పరామర్శించారు. రాజేశ్వరి మృతి పట్ల మండలి ప్రగాఢ సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



## కోడూరు ప్రభుత్వ హైస్కూల్ ఉత్తమ విద్యనందించింది

**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు ప్రభుత్వ హైస్కూల్ 75 ఏళ్ళ ఘన చరిత్ర కలదని ఎందరో ప్రతిభా వాంతులను తయారు చేసిన ఖ్యాతి ఈ హై స్కూలుకు ఉందని ప్రధానోపాధ్యాయులు ఆలా రమణ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వం విద్యార్థులు కొందరు మాట్లాడుతూ తామకు మంచి విద్య బుద్ధులు నేర్పిన పాఠశాల మహోన్నత స్థాయి చరిత్ర కలిగి ఉందన్నారు. అత్యుత్తమ విద్యా విధానంతో, అంకితభావం కలిగిన ఉపాధ్యాయుల పట్ల భయ భక్తులతో తామంతా క్రమశిక్షణతో ఎదిగేందుకు ఈ పాఠశాల బాటలు వేసిందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కోడూరు కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**నందిగామ, డిసెంబర్ 7,మేజర్ న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని టీడీపీ నాయకులు అన్నారు. పట్టణంలోని 11వ వార్డు వివేకానంద స్కూల్లో శనివారం జరిగిన మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ నాయకులు కొప్పాకుల వరలక్ష్మి (ఏ వన్ శ్రీను సతీమణి)మండవ పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవటం వల్ల పేదరికాన్ని జయించవచ్చు అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన స్థానాల్లో ఉన్నప్పుడు ఉద్యోగాలు వ్యాపారాల్లో స్థిరపడినప్పుడు తల్లిదండ్రులను, చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొంచెం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అన్ని దానాల్లోకి రక్తదానం గొప్పదని ఇండియన్ రెడ్ క్రాస్ అవనిగడ్డ సబ్ బ్రాంచ్ చైర్మన్ గుడివాక శేషుబాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ సబ్ బ్రాంచ్, జాతీయ సేవా పథకం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఉమారాణి అధ్యక్షత వహించగా రక్తదాన శిబిరం లో 51 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శేషుబాబు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా లో రక్తం అందక అనేక మంది పేషంట్ లు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా జిల్లా రెడ్ క్రాస్ సంస్థ సూచన మేరకు అవనిగడ్డ సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ తోట బాలాజీ, సెక్రటరీ శంకర్ నాథ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ అన్నపరెడ్డి వీరకుమారి, సబ్ బ్రాంచ్ చైర్మన్ శేషుబాబు లకు మెమెంటో లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా వైస్ చైర్మన్ వంగర శేషగిరిరావు, రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హనుమంతయ్య, జిల్లా కో ఆర్డినేటర్ హరి కృష్ణ, నాగాయలంక సబ్ బ్రాంచ్ చైర్మన్ శివ విష్ణు, అవనిగడ్డ బ్రాంచ్ వైస్ చైర్మన్ గరికిపాటి హరిప్రసాద్, కోశాధికారి అల్లంశెట్టి వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ కోడూరు శ్రీనివాసరావు, కార్యనిర్వాహక సభ్యులు కొండవీటి ఈశ్వరరావు, మత్తి శ్రీనివాసరావు, ఆది రామమోహనరావు, సామర్ల మల్లిఖార్జునరావు, సింహాద్రి రామ లింగేశ్వరరావు, దుద్దు కృష్ణారావు, బెజవాడ ధన సురేష్, టెక్నీషియన్స్, రెడ్ క్రాస్ సభ్యులు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

## జడ్పీ బాలికొన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్



**తిరువూరు మేజర్ న్యూస్:** స్థానిక జడ్పీ బాలికొన్నత పాఠశాలలో శనివారం మెగా పేరెంట్స్– టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎంఎల్ఏ కొలికపూడి శ్రీనివాసరావు విద్యార్థిను లు, తల్లి తండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా 10వ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతంగా రాణించే (టాప్ మార్కులు సాధించే) 100 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 వేల ఇస్తానని ఆయన ప్రకటించారు. ప్రభుత్వ కళాశాలలో ఉన్నతంగా రాణించే 100 మంది ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా ల్యాప్టాప్‌లు ఇస్తానని తెలిపారు. జడ్పీ పాఠశాలకు తనవంతుగా రూ.లక్ష ఇస్తానని ప్రకటించారు.

## డివిఆర్ హాస్పిటల్‌ను ఆర్డీవో బాలకృష్ణ ఆకస్మిక తనిఖీ



**నందిగామ, డిసెంబర్ 7, మేజర్ న్యూస్:** పట్టణంలోని దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్‌ను నందిగామ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కే బాలకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఏరియా హాస్పిటల్‌లో ఓపి మేల్ వార్డ్స్, ఫిమేల్ వార్డ్స్, చిల్డ్రన్ వార్డ్స్, పీపీ యూనిట్‌ను ల్యాబ్‌ను పరిశీలించారు. ఎన్టీఆర్ వైద్య సేవా కింద సరిఅయిన ఆహారం రోజు అందించాలి అని, రోగులకు సత్వరమే వైద్యం అందించాలి అని తెలియజేశారు.వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్సి హాస్పిటల్ అభివృద్ధి సొసైటీ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, హాస్పిటల్ సూపర్డెంట్ సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీపీని కలిసిన హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్



**నందిగామ, డిసెంబర్ 7, మేజర్ న్యూస్:** పట్టణంలోని డివిఆర్ హాస్పిటల్ అభివృద్ధి చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు ఏసిపి తిలక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి హాస్పటల్ అభివృద్ధి గురించి అక్కడి సమస్యలను వివరించుట జరిగింది వెంటనే స్పందించి 24/7 ఇద్దరు పిసిలను ఏర్పాటు చేశారు. వారు రాత్రి టైంలో హాస్పిటలకు వచ్చు రోగులులకు అవసరమైన డాక్టర్లు కు ఇన్ఫర్మేషన్ ఇచ్చి డాక్టర్స్‌ని అందుబాటులో తెచ్చె విదంగా ఏర్పాటు చేశారు. హాస్పిటల్‌లో అవసరమైన తాగు నీరుకి ఆర్వో ప్లాంట్ ఏర్పాటు కు హామీ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తెలుగు రైతు అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాల ప్రసాద్, టీడీపీ నాయకులు కొందూరు వెంకటరమణ, దాములూరి మధుసూదన్ రావు పాల్గొన్నారు.

## విప్ సౌమ్యని కలిసిన నాయి బ్రాహ్మణుల సంఘం



**నందిగామ, డిసెంబర్ 7, మేజర్ న్యూస్:** ప్రభుత్వ విప్,నియోజకవర్గ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ని మర్యాదపూర్వకంగా నందిగామ పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం నాయి బ్రాహ్మణ సంఘం కలిశారు. వారు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాసిరెడ్డి ప్రసాద్, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి





**విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం కూడా అవశ్యం**

**విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటం సమిష్టి బాధ్యత**

**అంకిత భావంతో విద్యాబోధన జరగాలి**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ, డిసెంబర్ 7, మేజర్ న్యూస్:** విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటం సమిష్టి బాధ్యత అని, విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం కూడా నేర్పించాలని ప్రభుత్వ విప్ – శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్–టీచర్స్ సమావేశం నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ముందుగా ఏపీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్– శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసి దానికి అనుగుణంగా వారిని ప్రోత్సాహించాలన్నారు. ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యాబోధన చేయాలన్నారు. అప్పుడే సత్ఫలితాలు సాధిస్తామన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల స్థాయి మెరుగు పరిచి మరింత నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవలసిన అవసరమైన చర్యలను విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చర్చించుకోడానికి పేరెంట్స్, టీచర్స్ సమావేశం' సరైన వేదికన్నారు. ఈ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగు పరచడానికి ఎంతో దోహదపడతాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047 లక్ష్యంతో నవ్యాంధ్ర అభివృద్ధికి శ్రమిస్తున్నారని అన్నారు. గతంలో విజన్ 2020 లక్ష్యంతో ఉమ్మడి ఏపీని సీఎం చంద్రబాబు ప్రగతిపథంలో పయనింప చేశారన్నారు.అనంతరం విద్యార్థుల సమగ్ర ప్రగతిపై ఉపాధ్యాయులు, తల్లితండ్రులతో చర్చించారు. ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనలపై చర్చించారు. మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం' ఒక పండుగ వాతావరణంలో ఆత్మీయ సమావేశంలా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో సమగ్ర విద్యా ప్రగతి పత్రాలు, ఆరోగ్య రికార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, కమిషనర్ రమణ బాబు, ఎమ్మార్వో సురేష్, అధికారులు, స్థానికులు, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోనయపాలెంలో పేరెంట్ టీచర్స్ మీటింగ్



**చందర్లపాడు, డిసెంబర్ 7, మేజర్ న్యూస్:** మం డలంలోని కోనాయ పాలెం గ్రామంలో శనివారం మెగా పేరెంటు టీచర్స్ మీటింగు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ ప్రోగ్రాంను స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎస్ఎంసి చైర్మన్ జాన్ కోటయ్య, మాజీ జెడ్పిటిసి వాసిరెడ్డి ప్రసాద్, టీడీపీ నాయకులు గుత్తికొండ. రాంబాబు, గ్రామ సర్పంచ్ వెంకట్రావమ్మా, విద్యార్థి యొక్క తల్లిదండ్రులు, దాతలు, గ్రామ పెద్దలు మొదలైన వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించి ఉన్నారు. దీనితో పాటుగా విద్యార్థులు తల్లిదండ్రులకు ఆటల పోటీలను నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులకు, తల్లిదండ్రులకు సైబర్ క్రైమ్ ఎస్సై ద్వారా సైబర్ క్రైమ్‌పై సూచనలు ఇస్తూ, విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్నిలో భాగంగా ముఖ్యమంత్రి యొక్క ప్రసంగాన్ని డిజిటల్ వీడియో ద్వారా ప్రదర్శిస్తూ చాలా చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్ టీచర్స్ సమావేశంలో వీరంకి వీరస్వామిన్



**నందిగామ, డిసెంబర్ 7, మేజర్ న్యూస్:** తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థుల ఆత్మీయ సమావేశ నిర్వహించారు.ఈ సమావేశంలో నందిగామ మండలం కంచల గ్రామంలో యూపీ స్కూల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులతో గ్రామ నాయకులతో కలిసి నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ పాల్గొని విద్యార్థులకు పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి వల్లి కళ్యాణం



**నందిగామ, డిసెంబర్ 7, మేజర్ న్యూస్:** సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా రైతు పేటలో గల శ్రీ గణపతి శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. సుబ్రహ్మణ్య స్వామి వల్లి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.స్వామివారి కల్యాణం చూడడానికి నందిగామ పట్టణం చుట్టుపక్కల గ్రామాల భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.స్వామివారి కల్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భారీ సంఖ్యలో హాజరయ్యారు. పలువురు భక్తులు తమ స్థోమతను బట్టి చందాల రూపంలోస్వామివారికి నగదు కానుకలు అందజేశారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని రామచంద్రపురం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవటం వల్ల పేదరికాన్ని జయించవచ్చు అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన స్థానాల్లో ఉన్నప్పుడు ఉద్యోగాలు వ్యాపారాల్లో స్థిరపడినప్పుడు తల్లిదండ్రులను, చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గడ్డి రోజా రాణి, పాఠశాల చైర్మన్ పి రాజేశ్వరి, సర్పంచి ఎం సీతయ్య, విజయవాడ సబ్ ఇన్స్పెక్టర్ పి కిషోర్, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ ఎం నాగబాబు, విఆర్ఓ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# విద్యాలయాలను దేవాలయాలుగా భావించాలి

## పాఠశాలల అభివృద్ధికి పూర్వవిద్యార్థులు ముందుకు రావాలి : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్.





**గన్నవరం, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ :** విద్యాలయాలను దేవాలయాలు లా భావించాలని గన్నవరం శాసనసభ్యులు, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో భాగంగా శనివారం రామవరప్పాడు జిల్లా పరిషత్ పాఠశాల, నిడమానూరు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి అనంతరం విద్యార్థులతో ముచ్చటించి... పలు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణాజిల్లాలో జిల్లా పరిషత్ స్కూల్స్ లో నిడమానూరు జిల్లా పరిషత్ పాఠశాల అతి పెద్దది అని అన్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకారం అందించాలని తన సహకారం ఎప్పుడు ఉంటుందని వెల్లడించారు. ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది విదేశాలలో స్థిరపడ్డారని, ఒక వాట్స్ యాప్ గ్రూప్ ఏర్పాటు చేసి పూర్వ విద్యార్థులను ఐక్యం చేయాలన్నారు. రాజుల పాలనలో ఆలయాలకు మాన్యాలు ఇచ్చేవారని స్వతంత్రం వచ్చిన తర్వాత పాఠశాలలకు విరాళాలు ఇచ్చేవారని చెప్పారు. అలాంటి నాయకులూ ఇప్పుడు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాను చదువుకున్న కెసిపి పాఠశాల ల్యాబ్ కోసం విరాళం ఇచ్చానని, చదువుకున్న కళాశాలకు తరగతుల నిర్మాణం చేసానని ఇదే స్ఫూర్తితో పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు ఏదోఒకటి చేయాలనీ పిలుపునిచ్చారు. నిలిచిపోయిన తరగతి గదుల నిర్మాణ పనులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చి వాటిని పూర్తి చేసేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. స్కూల్ పరిసర ప్రాంతాలలో గంజాయి సంస్కృతి ఎక్కువగా ఉందని తన దృష్టికి వచ్చిందని డీఎస్పీకి, సర్కిల్ ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి గంజాయి ఆనవాళ్ల పై ఉక్కుపాదం మోపాలని ఆదేశిస్తానని స్పష్టం చేశారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరిస్తానని అన్నారు. జిల్లాల పునర్విభజన కారణంగా నిడమానూరు జిల్లా పరిషత్ పాఠశాలకు డిఎంఎఫ్ ఫండ్ ఇవ్వలేకపోతున్నాని చెప్పారు. వాటర్ షెడ్ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని సూచించారు. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తున్నారని ఇందులో భాగంగా మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం నిర్వహించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు అరురు వెంకట రత్న, సూరిబాబు, విజయవాడ రూరల్ మండల అధ్యక్షులు గొడ్డళ్ళ చిన రామారావు, నాయకులు బండి వెంకట్రావు (నాని), గూడవల్లి నరసింహారావు, కొల్లా ఆనంద్, మదాల నాని, పొదిలి దుర్గారావు, జాలాది రామచంద్రరావు, షేక్ ఆదాం షఫీ, విజయ, అడుసుమిల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రమశిక్షణ కూడా అలవాటు చేసుకోవాలి

## ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని, నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పట్టణ, మండల పరిధిలో వివిధ పాఠశాలల్లో నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన పలు పాఠశాల ల్లోని కార్యక్రమాలలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులతో కలిసి అనేక సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి నారా లోకేష్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం కొన్ని పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీసి వారి అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఎమ్మెల్యే కాగిత ఆత్మీయ సమావేశంలో ఉపాధ్యాయులను కోరారు. అంతేగాక ఉపాధ్యాయులు అంకిత భావంతో విద్యార్థులకు విద్యను బోధించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# పిల్లల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు అవ్వాలి




**గన్నవరం, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో గన్నవరం పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఎన్.అనితా అధ్యక్షతన టీచర్స్ - పేరెంట్స్ మెగా మీట్ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య పాల్గొని ప్రసంగించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన ప్రణాళిక రూపొందించుకుని బడి పిల్లల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది అని అన్నారు. ఇది తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం గా భావించాలన్నారు. పిల్లల చదువు, ఆరోగ్యం, భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమంలో చర్చ జరగాలని కోరారు. అనంతరం ఆమె విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. విద్యార్థులను ఆప్యాయంగా పేర్లు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కరచాలనం చేశారు.వివిధ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను ఆమె అభినందించారు. అందరూ బాగా చదవాలని స్వసక్తితో ఎదిగి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే చదువు ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు కూడా పిల్లలు ఎలా చదువుతున్నారు అనే విషయంపై ఎప్పటికప్పుడు దృష్టిసారించాలని, తద్వారా వారు మరింత మెరుగ్గా విద్యలో రాణించేలా చూడాలని సూచించారు. పాఠశాలను సుందరంగా తీర్చిద్దుతూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటున్న పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. అనంతరం టాగ్ ఆఫ్ వార్ వంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు విశ్రాంత ఉద్యోగులు జయరాజు, నాగేశ్వరరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఎం ఎన్ కె రహదారి పరిశీలన

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** ఏ.కొండూరు అడ్డరోడ్డు నుండి విస్సన్నపేట వరకు వెళ్లే ఎంఎన్కె.రహదారికు మరమ్మతులు చేయటానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం ఆర్ అండ్ బి అధికారులు రహదారి పరిశీలించారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. గిరిజన సంఘం నాయకులు బి గోపిరాజు పాల్గొన్నారు.

## జనవరి 3,4,5 తేదీల్లో సీపీఎం ఎన్టీఆర్ జిల్లా మహాసభలు



**విసన్నపేట మేజర్ న్యూస్:** సీపీఎం 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు సానికొమ్ము నాగేశ్వర్ రెడ్డి శనివారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 3,4,5తేదీల్లో సీపీఎం ఎన్టీఆర్ జిల్లా మహాసభలను నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీపీఎం ఏర్పడిన తర్వాత మొదటిసారి 60 సంవత్సరాల తర్వాత ఈ మహాసభలు తిరువూరులో జరగటం సీపీఎం శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతుందని కావున ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభలు తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్ ఆహ్వాన సంఘం అధ్యక్షులు గొల్లపల్లి వెంకటరత్నం. చిన్న బాబు, విస్సన్నపేట మండల కార్యదర్శి నాగరాజు. మండల కమిటీ సభ్యులు కరెడ్ల ధనలక్ష్మి. ఆదుమిల్లి కిషోర్ మేకల జ్ఞాన రత్నం పులిబల్ల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకర వాతావరణంలో పేరెంట్స్ మీటింగ్



**కృత్తివెన్ను డిసెంబర్ 7 మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు పాలకులు నాయకులు అందరూ కలిసి పాఠశాలల వద్ద సహ పంక్తి భోజనాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభ పాటవాలను తల్లిదండ్రులకు వివరించడంతోపాటు ఇంటిదగ్గర విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా పాఠశాల అభివృద్ధి తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులను పాఠశాలకు పంపించే విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకూడదన్నారు. నేటి బాలలే భావితరాలకు మార్గదర్శకులు అని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించడంతోపాటు వారికి బహుమతులను అందించారు. తల్లిదండ్రులు పాఠశాలలకు తరచుగా వస్తు తమ పిల్లలు చదువు విషయంలో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాలకులు గ్రామ పెద్దలు సితనపల్లి ఎంపీపీ స్కూల్ కమిటీ చైర్మన్ ముంద్రు యేసుపాదం తదితరులు పాల్గొన్నారు.

## రానా ప్రతాప్‌కు మాజీ ఎమ్మెల్యే నివాళి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక రెండవ వార్డ్ కి చెందిన సబ్ ట్రెజరీ కంప్యూటర్ ఆపరేటర్ సైకం రానా ప్రతాప్ గుండెపోటుతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రతాప్ మృతదేహాన్ని శనివారం సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆయన వెంట దివి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, ఆ పార్టీ నేతలు ఉన్నారు

## పులిగడ్డ గురుకులంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పులిగడ్డ గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ శనివారం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌టిపి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ ఏపీఆర్ఎస్ విద్యార్థులు విద్యతోపాటు క్రీడా రంగాల్లో కూడా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ముందంజలో ఉందన్నారు. సిఫార్సులకు అతీతంగా ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు సీట్లు లభించే ఈ పాఠశాల ప్రతి ఏటా మొదటి స్థానంలో నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి అనిత, పేరెంట్స్ కమిటీ ఛైర్ పర్సన్ జ్యోత్స్న రాణి, వైస్ చైర్మన్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**కృత్తివెన్ను డిసెంబర్ 7 మేజర్ న్యూస్ :** సీతనపల్లి వద్ద ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయం వద్ద అయ్యప్ప మాల, భవాని మాల ధరించిన భక్తులకు అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ, దాతల సహకారంతో ప్రతిరోజు సద్ది కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భా గంగా పిన్నెంటి రత్తయ్య దంపతులు శనివారం అయ్యప్ప స్వామి ఆలయం వద్ద సద్ది ఏర్పాటు చేశారు. దీక్ష చేపట్టిన మాలదారులు సద్ది స్వీకరించి దాతల కుటుంబ సభ్యులకు ఆశీస్సులు అందజేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూటమి నేతల పరిశీలన



**పామర్రు డిసెంబర్ 7 మేజర్ న్యూస్ :** పామర్రు మండలం కొండిపర్రు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను సచివాలయం ఇంజనీరు రామకృష్ణతో కలిసి స్థానిక కూటమి నాయకులు పర్యవేక్షించారు. గ్రామ టీడీపీ అధ్యక్షులు నూకవరపు వీరాంజనే యులు పసుపులేటి విజయ్ కుమార్, ముదునూరు సువర్ణ రాజు, ఏకుల చిరంజీవి, నూకవరపు కిరణ్, ముత్యాల సాంబశివరావు, బొమ్ము వీరాంజనేయులు, పోలగాని ఈశ్వరరావు తదితర నాయకులు కార్యకర్తలు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన వారిలో ఉన్నారు.

## ఎస్ బాలయ్య అగ్రహారం పాఠశాలలో మెగా పేరెంట్స్ డే



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రము అంతటా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా సుఖర్లబాద్ లోని ఎస్ యం పీ ఎస్ బాలయ్య అగ్రహారం పాఠశాలలో పాల్గొన్న, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు వీరితోపాటుగా డివిజన్ ఇంచార్జ్ అడపా రత్నాకర్, స్కూల్ సిబ్బది. ఈ సందర్బంగా అడపా రత్నాకర్ చైర్మన్ చేతులుమీదగా అంగన్వాడీ స్కూల్ కి ఫ్యాన్, లైట్ డొనేట్ చేయడం జరిగింది.

## మిషన్‌తో కోత కోసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**పామర్రు డిసెంబర్ 7 మేజర్ న్యూస్:** పామర్రు మండలం జమ్మీగొల్వేపల్లి గ్రామంలో వరి కోత మిషన్ ధాన్యాన్ని స్థానిక శాసనసభ్యులు వరల కుమార్ రాజా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ గిట్టుబాటు ధరలకు ప్రభుత్వానికే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు కూడా తమ ధాన్యానికి వెంటనే నగదు వస్తోందని గతంలో ఎన్నడు ఈ విధంగా జరగలేదని పేర్కొంటూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జనసేన పార్టీ పామరు నియోజకవర్గ ఇంచార్జి తాడిశెట్టి నరేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పండుగ వాతావరణంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశాలు






**పామర్రు డిసెంబర్ 7 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు- తల్లిదండ్రుల సమావేశాలను శనివారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ వేడుకలను ఉపాధ్యాయులు నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు ప్రత్యేకంగా రంగవల్లుల పోటీలను నిర్వహించారు. అలాగే ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఈ సమావేశాలను నిర్వహించగా పలువురు తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు పలు సూచనలను అందించారు. అలాగే ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు తాము చేస్తున్న కృషిని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు వివరించారు. తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దటానికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక వసతులు, అలాగే విద్యార్థులకు అందిస్తున్న వివిధ పథకాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పామర్రు మండలం జమీగొల్వేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పమిడిముక్కల మండలం చోరగుడిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా సమావేశాలలో ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణను రూపొందించి అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా దానిని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే పమిడిముక్కల మండలం మేడూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ పాల్గొన్నారు. ఆ పాఠశిల పూర్వ విద్యార్థి అయిన గోపాలకృష్ణ పాఠశాలలో భౌతిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గ్రామస్తుల సహకారంతో పాఠశాలలో మౌలిక వసతుల కల్పన చేపడతామని పేర్కొన్నారు. అలాగే తోట్లవల్లూరు మండలం తోట్లవల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పాల్గొన్నారు. పాఠశాలలో అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యే కుమార రాజా సహకారంతో పనులు చేపడతామని తెలిపారు. పెనమకూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో జరిగిన కార్యక్ర మాలకు ఆయా గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు తదితర ప్రజాప్రతిని ధులు, పూర్వ విద్యార్థులు, తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామినేని జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు డిసెంబర్ 7 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం కుమ్మమూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామినేని వెంకటబసవ కుటుంబరావు 57వ జన్మదిన వేడుకలలో పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం పార్టీ అధ్యక్షునిగా అలాగే జిల్లా తెలుగు యువత అధ్యక్షునిగా పనిచేసిన కుటుంబరావు సేవలను పార్టీ ఎల్లప్పుడు గుర్తించుకుంటుందన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సైతం తన గెలుపు కోసం ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తోట్లవల్లూరు మండలంలో అన్ని స్థానాలు కైవసం చేసుకునేలా ఇప్పటినుండే తెలుగుదేశం పార్టీ కార్యక ర్తలు, నాయకులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వీరపనేని శివరాం, ఈడే రేణుకా రావు, జన సేనపార్టీ పామర్రు నియోజకవర్గ ఇం చార్జ్ తాడిశెట్టి నరేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పామర్రు డిసెంబర్ 7 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని వేరువేరు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. తోట్లవల్లూరు మండ లం కనకవల్లి గ్రామంలో మరీదు చంద్రరావు కుమార్తె వివాహ వేడుకలలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం, కార్యదర్శి లుక్కా రేణుకారావు, పార్టీ నాయకులు ఘటా సురేష్, రాంబాబు తదితరులు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదిం చారు. అలాగే వీరంకిలాకులోని కళ్యాణ మండపంలో జరిగిన ఉయ్యూరు వెంకటేశ్వరరావు కుమారుని వివాహ వేడుకలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మ ణ్యేశ్వర రావు, నరేంద్ర తదితరులు కూడా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# సంస్కృతి సంప్రదాయాలకు కళలు దోహదం



**పామర్రు డిసెంబర్ 7 మేజర్ న్యూస్:** దేశ సంస్కృతి, చరిత్ర, సాంప్రదాయాలకు కళలు దోహద పడతాయని, అలాంటి కళలు అంతరించి పోకుండా కళా పరిషత్ వారు కృషి చేయటం, కళాకారులను, కవులను, కళా పోషకులను సన్మానించటం తో కళలు కు జీవం పోయటమేనని భారత ప్రభుత్వ పూర్వపు విజిలెన్స్ కమిషనర్ కొసరాజు వీరయ్య చౌదరి పేర్కొన్నారు. మహానటి సావిత్రి 88వ జయంతిని పురస్కరించుకుని పామర్రు కళాపరిషత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొసరాజు వీరయ్య చౌదరి మాట్లాడుతూ నేటి తరం వారికి సావిత్రి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అలనాటి సినీ హీరో గొల్లపల్లి వెంకట నారాయణ రావు మాట్లాడుతూ సావిత్రితో ఉన్న అనుబంధం, చిన్ననాటి బాల్యం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నేటి తరం నటులకు సావిత్రి జీవితం ఆదర్శమని, ఆమెకు ఎవరూ సాటి రారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరయ్య చౌదరి దంపతులను, అలాగే నారాయణరావును కళాపరిషత్ తరఫున ఘనంగా సత్కరించారు. ముందుగా సావిత్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కళా పరిషత్ అధ్యక్షులు ఎన్.త్రివిక్రమ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాపరిషత్ గౌరవ అధ్యక్షుడు పీఎంఎస్ ప్రసాద్, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, గ్రామ సర్పంచ్ గోట్రు భారతి, కళాపరిషత్ డైరెక్టర్ టీవీఎస్ గురుకుల్, సభ్యులు దాసరి వెంకటరత్నం, తిరుమలశెట్టి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీతాచార్య హిందూ ధర్మ ప్రచారకులు ఘంటసాల బసవయ్య చే భగవద్గీత ధర్మ ప్రవచనం జరిగింది.

# ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్-2025 కోసం యూపీ డిప్యూటీ సీఎం నేతృత్వంలో రోడ్ షో






విజయవాడ, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ : మహాకుంభ్ 2025ని భారత సాంస్కృతిక ఐక్యతకు ప్రపంచ చిహ్నంగా మార్చాలని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అనుకుంటోంది. ఇందులో భాగంగా ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య సారథ్యంలో విజయవాడలో భారీ రోడ్‌షో జరిగింది. రోడ్‌షో అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శంగా నిలిచే ఓ అద్భుతమైన వేడుకగా 'మహాకుంభ్'ను అభివర్ణించారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్-2025లో పాల్గొనాల్సిందిగా తెలంగాణ ప్రజలను ఈ సందర్భంగా ఆయన ఆహ్వానించారు. అంతర్జాతీయ భాగస్వామ్యం, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఈ కార్యక్రమం చారిత్రాత్మకంగా నిలిచిపోయేందుకు ప్రభుత్వం గణనీయమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. మహాకుంభ్ భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక స్ఫూర్తిని కలిగి ఉందని,'ఏక్ భారత్- శ్రేష్ఠ్ భారత్-సంవేశి భారత్ (ఏక భారతదేశం, గొప్ప భారతదేశం, సమ్మిళిత భారతదేశం)ను స్పృశించే దైవిక, శక్తివంత రూపమని పేర్కొన్నారు. "ప్రపంచ వేదికపై భారత సాంస్కృతిక గర్వానికి చెరగని చిహ్నంగా నిలిచిన ప్రయాగ్‌రాజ్ మహా కుంభ్.. 2019లో అద్భుతమైన, గొప్ప అనుభవాన్ని అందిచడాన్ని మీలో చాలా మంది చూసి ఉండవచ్చు' అని విలేఖరుల సమావేశంలో ఉపముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఈ వేడుకను సమర్ధంగా నిర్వహించిన విషయాన్ని ప్రపంచమంతా అంగీకరించింది కూడా అని అన్నారు. ఈ సంవత్సరం అంతకుమించి వైభవంగా మహాకుంభ్ వేడుక జరుగుతుందని ఆయన నొక్కి చెప్పారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్-2025కు 45 కోట్ల మందికి పైగా యాత్రికులు, సాధువులు, సన్యాసులు, పర్యాటకులను ఆహ్వానించే అవకాశం ఉంది. ఇందు కోసమని సన్నాహక ఏర్పాట్లను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సకాలంలో పూర్తి చేసింది. ఉపముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. "గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో జనవరి 13 నుండి ఫిబ్రవరి 26, 2025 వరకు ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమున, సరస్వతి నదుల సంగమం పవిత్ర ఒడ్డున మహాకుంభ్ జరుగుతుంది. మానవాళికి అసంపూర్ణ సాంస్కృతిక వారసత్వంగా యునెస్కో గుర్తించిన మహాకుంభ్.. 12 సంవత్సరాల విరామం తర్వాత మరోసారి పవిత్ర భూమి ప్రయాగలో జరుగుతోంది.

**స్వచ్ఛ, శుభ్రత, సురక్షిత,హరిత మహాకుంభ్..**

మహాకుంభ్ ఏర్పాట్లపై మీడియాతో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఇది పరిశుభ్రమైన, ఆరోగ్యకర, సురక్షిత, డిజిటల్ మహాకుంభ్ అవుతుంది. ప్లాస్టిక్ రహిత మహకుంభ్ గా ప్రకటించడం ద్వారా పర్యావరణహిత కార్యక్రమంగా దీనిని మార్చాలని మేము ప్రతిన పూనం. ఈ కార్యక్రమంలో భాగంగా మేళా ప్రాంతంలో వివిధ దోన-పట్టాల విక్రయదారులకు దుకాణాల ఏర్పాటుకు అవకాశం కల్పించాం. పరిశుభ్రతపై చర్చించడానికి 400 పాఠశాలల ప్రిన్సిపాళ్ళతో సమావేశాలు జరిపాం. 4 లక్షల మంది పిల్లలకు స్వచ్ఛ మహకుంభంపై సమాచారం ఇచ్చాం. ప్రయాగ్‌రాజ్ జనాభా కంటే ఇది 5 రెట్లు ఎక్కువ. అలాగే హర్ ఘర్ దస్తక్ ప్రచారం కింద సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత పర్యావరణం అనే సందేశాన్ని ప్రతి ఇంటికి పంపిస్తాం" అని ఆయన చెప్పారు. మహాకుంభమేళా 2025ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. 'ప్రయాగ్‌రాజ్ అంతటా సుమారు మూడు లక్షల మొక్కలను పెంచాం. మేళా ముగిసిన తర్వాత కూడా వాటి సంరక్షణ, నిర్వహణకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం హామీ ఇచ్చింది' అని వెల్లడించారు.

**యాత్రికులు, సాధువులు, పర్యాటకులకు సమగ్ర ఆరోగ్య సంరక్షణ సేవలు**

ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ మహాకుంభమేళాకు సన్నాహాలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. యాత్రికులు, సాధువులు, మహాకుంభ్‌లో కల్పవాస్‌ని చూసే వారు, పర్యాటకులకు ఆరోగ్య సంరక్షణ ఏర్పాట్లు చేయడం లాంటివి ఇందులో ఉన్నాయి. పెద్ద సంఖ్యలో స్పెషలిస్టు వైద్యులను అందుబాటులో ఉంచారు. పరేడ్ గ్రౌండ్ వద్ద 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. 20 పడకలతో మరో రెండు ఆసుపత్రులు, 8 పడకల చిన్న ఆసుపత్రులను కూడా సిద్ధం చేశారు. మేళా ప్రాంతం, ఆరైల్ వద్ద రెండు 10 పడకల ఐసీయూలను ఆర్మీ హాస్పిటల్ ఏర్పాటు చేసింది. ఈ ఆసుపత్రుల్లో 24 గంటలూ వైద్యులు విధులు నిర్వహిస్తారు. మొత్తం 291 మంది ఎంబీబీఎస్ వైద్యులు, స్పెషలిస్టులు, 90 మంది ఆయుర్వేద, యునాని నిపుణులు, 182 మంది నర్సింగ్ సిబ్బంది ఉంటారు. అంతేకాదు ఈ ఆసుపత్రుల్లో పురుషులు, స్త్రీలు, పిల్లలకు ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. డెలివరీ గదులు, అత్యవసర వార్డులు, వైద్యుల గదులు కూడా అందుబాటులో ఉంటాయి.

**భక్తులకు డిజిటల్ మహాకుంభ్ అనుభూతి**

మీడియాతో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దైవిక, గొప్ప, డిజిటల్ మహాకుంభ్ నిర్వహించడానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రత్యేక వెబ్‌సైట్, యాప్‌ను ప్రారంభించడం, 11 భాషల్లో ఏఐ-ఆధారిత చాట్‌బాట్‌బీ వ్యక్తులు వాహనాల కోసం క్యూఆర్-ఆధారిత పాస్‌లు, బహుభాషా డిజిటల్ లాస్ట్-అండ్-ఫౌండ్ సెంటర్‌బీ పరిశుభ్రత, గుడారాల కోసం ఐసీటీ పర్యవేక్షణబీ స్థలం, సదుపాయాల కేటాయింపు కోసం సాఫ్ట్‌వేర్‌బీ బహుభాషా డిజిటల్ సంకేతాలు (వీఎండీ), ఆటోమేటెడ్ రేషన్ సరఫరా వ్యవస్థ, డ్రోన్ ఆధారిత నిఘా, విపత్తు నిర్వహణ, 530 ప్రాజెక్టుల పర్యవేక్షణ కోసం లైవ్ సాఫ్ట్‌వేర్, ఇన్వెంటరీ ట్రాకింగ్ సిస్టమ్, గూగుల్ మ్యాప్స్ ద్వారా అన్ని ప్రాంతాల అనుసంధానం వంటి సన్నాహాలను ప్రభుత్వం చేసింది. పర్యాటకులకు పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఇందుకోసం 101 స్మార్ట్ పార్కింగ్ సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చారు. వీటిల్లో రోజుకు ఐదు లక్షల వరకు వాహనాలను నిలిపే వీలుంటుంది. పార్కింగ్ ప్రాంతం 1,867.04 హెక్టార్లలో విస్తరించి ఉంది. ఇది 2019లో పార్కింగ్ కోసం కేటాయించిన 1,103.29 హెక్టార్లతో పోలిస్తే 763.75 హెక్టార్లు ఎక్కువ. ఈ పార్కింగ్ సౌకర్యాలను అనుసంధానిత కంట్రోల్ కమాండ్ కేంద్రం ద్వారా పర్యవేక్షిస్తారు.

**స్వచ్ఛమైన తాగునీరు, ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ కమాండ్ సెంటర్, రివర్ ఫ్రంట్‌తో సహా 44 ఘాట్‌లలో పూల జల్లుల కోసం ఏర్పాట్లు**

విలేకరుల సమావేశంలో ఉపముఖ్యమంత్రి మహాకుంభ్ ఏర్పాట్లను వివరించారు. మహకుంభ్ నగరంలో భక్తులు స్నానాలు ఆచరించేందుకు వీలుగా ప్రస్తుతం 35 శాశ్వత ఘాట్‌లు, 9 కొత్త ఘాట్‌లను నిర్మించినట్లు తెలిపారు. 12 కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న మొత్తం 44 ఘాట్‌లలో ఏరియల్ ఫ్లవర్ షవర్స్ ఉంటాయి. ముంబైలోని మెరైన్ డ్రైవ్ తరహాలో రివర్ ఫ్రంట్‌ను గంగానది ఒడ్డున సంగం నుంచి నాగవాసుకి టెంపుల్ వరకు, సుర్దాస్ నుంచి ఛత్నాగ్ వరకు, కర్జన్ బ్రిడ్జ్ దగ్గర నుంచి మహావీర్ పూరి వరకు 15.25 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అదనంగా రద్దీ నిర్వహణను మెరుగుపరచడానికి అనుసంధానిత కంట్రోల్ కమాండ్ సెంటరును నవీకరించారు. ఎప్పటికప్పుడు సీసీటీవీ ద్వారా పర్యవేక్షణ కోసం 52-సీటర్ సెటప్‌లతో నాలుగు వీక్షణా కేంద్రాలను ఏర్పాటుచేశారు. మహాకుంభ్ కు హాజరయ్యే యాత్రికుల సంఖ్య లెక్కింపు సాంకేతికత పద్ధతిలో జరుగుతుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్-2025కి సుమారు 45 కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ప్రతి వ్యక్తిని లెక్కించడానికి మూడు రకాల సాంకేతిక పద్ధతులను వాడుతారు. మొదటి పద్ధతి అట్రిబ్యూట్- ఆధారిత అన్వేషణ. ఇక్కడ వ్యక్తుల లక్షణాల అన్వేషణ కెమెరాలను ఉపయోగించి ట్రాకింగ్ నజరుపుతారు. రెండవ పద్ధతిలో ఆర్‌ఎఫ్‌ఐడి రిస్ట్‌బ్యాండ్‌లు ఉంటాయి. వీటిని యాత్రికులకు ఇస్తారు. ఈ రిస్ట్‌బ్యాండ్‌ల ద్వారా, ఆర్‌ఎఫ్‌ఐడి రీడర్‌లను ఉపయోగించి ప్రవేశం, బయటికి వెళ్ళిన సమయాలను గమనిస్తారు. మూడవ పద్ధతి మొబైల్ యాప్ ట్రాకింగ్.. ఇక్కడ యాత్రికుల సమ్మతితో, మొబైల్ అప్లికేషన్‌ని ఉపయోగించి జీపీఎస్ ద్వారా వారి లొకేషన్ ట్రాక్ చేయబడుతుంది. మహాకుంభ్ అనేది భిన్నత్వంలో భారతదేశం యొక్క ఏకత్వానికి శాశ్వతమైన, ఏకీకృత ప్రకటన కుంభం అనేది పవిత్ర జలాల్లో ఆచార పూర్వకంగా స్నానం చేయడం మాత్రమే కాదని, భారతదేశంలోని భిన్నత్వంలో ఏకత్వానికి శాశ్వతమైన, ఏకీకృత ప్రకటనగా ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. మహాకుంభం... విభేదాలు, వివాదాలు, విభజనలను నది పవిత్ర జలంలో ముంచి, సామాజిక సామరస్యానికి ఒక ఏకైక ఉదాహరణగా నిలిచే గొప్ప పండుగ. ఈ పండుగ భారతదేశానికి మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ సంస్కృతిని అనుసరించేవారికి కూడా ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో ఉత్తరప్రదేశ్ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ప్రపంచ వేదికపై మహాకుంభ్ మతపరమైన కార్యక్రమానికి సంబంధించి సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సాంప్రదాయ, పౌరాణిక విశేషాలను అపురూపంగా ప్రదర్శిస్తోందని ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ఉద్ఘాటించారు. సనాతన భారతీయుల గొప్ప పండుగ అయిన మహాకుంభ్-2025 కోసం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు, ప్రపంచం మొత్తానికి ఉత్తరప్రదశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానాలను అందజేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పవిత్ర తీర్థయాత్రలో పాల్గొనవలసిందిగా మిమ్మల్ని వినయపూర్వకంగా కోరుతున్నామని ఆయన అన్నారు.

# తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆదర్శంగా నిలవాలి



(మొదటిపేజీ తరువాయి)

ఉన్నతిని ఆశించే గురువులను తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రంలో 18 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్నట్లు, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించి భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. నేటి సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలంటే విద్య ప్రధాన పాత్ర పోషిస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు అభివృద్ధి చేయడంతో పాటు డ్రాప్స్ అవుట్స్ నివారణకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో తొలిసారి మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌దే అన్నారు. త్వరలో ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా తెలుగువారు ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆనాడు రాష్ట్రంలో ఐటీ అభివృద్ధి చేయడమే తార్కాణం అన్నారు. మహిళల్లో చైతన్యం తేవడానికి స్వర్గీయ ఎన్టీఆర్ తిరుపతిలో దేశంలో తొలిసారి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన విషయం మంత్రి గుర్తు చేశారు.తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పుట్టిన గడ్డకు మంచి పేరు తేవాలని విద్యార్థులు ప్రతిరోజు తమ మనసుల్లో భగవంతుని ప్రార్థించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆదర్శంగా ఉంటూ సెల్ ఫోన్ అవసరం మేరకే వినియోగించేలా చూడాలని మంత్రి సూచించారు. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతున్నట్లు మంత్రి వెల్లడించారు. పాఠశాల స్థాయిలోనే ఈగల్ ఫోర్స్ టీమ్ లను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇన్నోవేషన్స్ కోసం మచిలీపట్నం నేషనల్ కాలేజీలో త్వరలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. 2025 జనవరి 2, 3 తేదీల్లో మచిలీపట్నంలో యువ కెరటాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పార్క్ గర్ల్స్ హైస్కూల్లో గత ఏడాది పదవ తరగతిలో 90% ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు మంత్రి సూచించారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తమ సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం మంత్రి తల్లిదండ్రులచే తమ పిల్లలను ప్రతిరోజు బడికి పంపుతా మని, వారి విద్యా, మానసిక, నైతిక వికాసానికి చేయూతనిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. మాజీ పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషిస్తారని, అందుకే తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ప్రభుత్వం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. వారానికోసారైనా ఇలాంటి సమావేశాలు నిర్వహించాలని, విద్యార్థులు సెల్ ఫోన్ దుష్పరిణామాలకు గురికాకుండా చూడాలని సూచించగా, డీఈవో వెంటనే స్పందించి సోమవారం నుండి శనివారం వరకు రోజుకో తరగతి చొప్పున విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి రామకృష్ణను డీఈవో ఆదేశించారు. ఈ పాఠశాలలో స్కూల్ అవర్స్ లో ఉపాధ్యాయులు సెల్ఫోన్ వినియోగం నిషేధం ఇప్పటికే అమలు చేస్తున్నట్లు డీఈవో తెలిపారు.డీఈవో పివిజె రామారావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని విధంగా రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. పిల్లల అన్ని రకాల సామర్థ్యాలు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు లో ప్రస్ఫుటం చేస్తూ, వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు తెలియజేస్తూ వారికి అందిస్తున్నట్లు తెలిపారు.మహిళా పోలీస్ హేమలత సైబర్ నేరాల గురించి విద్యార్థినిలకు వివరించారు. తల్లిదండ్రులలో మహిళలకు రంగోలి, పురుషులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించగా, విజేతలకు మంత్రి బహుమతులు అందజేశారు. పూర్వ విద్యార్థిని బి. పద్మ ఈ పాఠశాలలో కష్టపడి చదివి ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన విషయం విద్యార్థులతో పంచుకుని, తనలాగా కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు.తొలుత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. రామకృష్ణ పాఠశాల సమగ్ర నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు బండి రామకృష్ణ, సోడిశెట్టి బాలాజీ, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యోన్నతికి పలువురు తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు ఉపాధ్యాయులతో పంచుకున్నారు. బందరు మండల ఎంఈఓ దుర్గాప్రసాద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.స్థానిక డివిజన్ ఇంచార్జ్ రాంబాబు వందన సమర్పణ గావించారు.డి ఎం హెచ్ వో డాక్టర్ జి గీతాబాయి, పలువురు స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం







## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## రూరల్ మండలం గుంటా కోడూరులో.. నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే రాము

**నందివాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండలం గుంట కోడూరు గ్రామంలో రూ. 10లక్షల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రోడ్లను ఏపీ సి.డబ్ల్యూ.సి చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనేక ఏళ్ల తర్వాత గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినందుకు ఎమ్మెల్యే రాముకు ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజలకు మంచి చేసేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిని వివరించారు. చరిత్రలో నిలిచిపోయేలా గుడివాడలో అభివృద్ధి పనులు జరిగేలా శక్తి వచ్చిన లేకుండా పనిచేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని మండలాలు, గుడివాడ పట్టణ అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో సహకరిస్తున్నారని.. ప్రజల తరఫున వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టీడీపీ నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి, ఎండిఓ విష్ణు ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ సూరిబాబు, గ్రామ సర్పంచ్ అంగడాల భారతి, గుంటా కోకోడూరు టీడీపీ నాయకులు అంగడాల వీరరాజు, అంగడాల శ్రీను, ఎంపీటీసీ అంగడాల రామాంజనేయులు, అక్కల రామాంజనేయులు, బండి భూషణం,వీర్ల రాజేష్, తుమ్మపూడి పవన్, కోటే నిరీక్షణ రావు, మద్దాల యేసుపాదం పాల్గొన్నారు.



ఉక్కళం శ్రీవాత్సవ్, వైష్ణవి దంపతులను ఆశీర్వదించిన ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** హైదరాబాదు న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ రిటైర్డ్ డిప్యూటీ మేనేజర్ ఉక్కళం అనంత కృష్ణ రేవతి దంపతుల ఏకైక కుమారుడు శ్రీవాత్సవ్, వైష్ణవిల వివాహానికి ఆధ్యాత్మిక సేవకులు, పాత్రికేయులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు, ఆయన భార్య జానకీ లక్ష్మి దంపతులు హాజరైనారు. ఎల్. బి. నగర్‌లో జరిగిన వివాహానికి, శనివారం బాచ్‌పల్లిలో వారింటికి వద్ద జరిగిన శ్రీ సత్య నారాయణ స్వామి వారి వ్రతానికి వెళ్ళి దంపతులను ఆశీర్వదించారు. పలువురు ప్రముఖులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శంకర మల్లిఖార్జున శర్మ, లక్ష్మీ శ్యామల, నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయం ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, అభయాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ కూనిశెట్టి నంద కిషోర్ తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.



## ఎంపీని కలిసిన హెచ్.బి. కాలనీ 300, 450 చ.గ. ఫ్లాట్స్ ఓనర్స్, రెంటల్స్ అసోసియేషన్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** హెచ్.బి. కాలనీ 300, 450 చదరపు గజాల ఫ్లాట్స్ ఓనర్స్, రెంటల్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)ని నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కమిటీ ప్రెసిడెంట్, సెక్రటరీ లు మాట్లాడుతూ మా కాలనీ అభివృద్ధికి సహకరించాలని ఎంపీని అడగడం జరిగింది. దీనికి ఎంపీ స్పందించి అందరం కలిసికట్టుగా నడిచి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనర్టీ నాయకులు ఏమ్ ఏస్ భేగ్, మాజీ కార్పొరేటర్ రామయ్య, 300, 450 చదరపు గజాల కాలనీ అధ్యక్షులు సేత చంద్ర శేఖర్, అజీజ్,,లక్ష్మి, రామ రావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠినమైన చర్యలు



### నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠినమైన చర్యలు తప్పవు అన్నారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా 12వ డివిజన్ అయ్యప్ప నగర్ పరిసర ప్రాంతాలని పర్యటించే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ట్రేడ్ లైసెన్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైసెన్స్ లేకపోవడం గమనించి వారిని వెంటనే లైసెన్స్ తీసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, లైసెన్స్ ఉంటేనే వ్యాపారం చేయాలని, సారిటరీ ఇన్స్పెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ట్రేడ్ లైసెన్సులు తనిఖీ చేయాలని అన్నారు అంతేకాకుండా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, సైడ్ డ్రైన్ లు తరచుగా శుభ్రం చేస్తూ ఉండాలని అన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని కమిషనర్ అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, ఇంచార్జి మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్పీఎస్, అనుబంధ సంఘాల కమిటీల నిర్మాణంలో భాగస్వాములవ్వండి





**విజయవాడ, మేజర్ న్యూస్ :** మహా జననేత మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విజయవాడ అర్బన్, తూర్పు నియోజకవర్గం, 8వ డివిజన్, పెటెంగిల్ పేటలో ఎంఆర్పీఎస్, అనుబంధ సంఘాల కమిటీల నిర్మాణంలో భాగంగా ఆ పేటలోనీ ముఖ్యులతో పెద్దలతో, యువకులతో ఎంఆర్పీఎస్ ఉత్తర కోస్తా జిల్లాల ఇన్చార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ చర్చించారు. సోమవారం అనగా 9వ తేదీ సాయంత్రం 4గంటలకు సమావేశం జరుపుకొని కమిటీల నిర్మాణానికి సమయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ మామిడి రాంబాబు మాదిగ, ఎంఎస్పీ కో ఇన్చార్జ్ వేల్పుల సురేష్ మాదిగ, అర్బన్ ఎంఆర్పీఎస్ నాయకులు జిల్లా సురేష్ మాదిగ, జైహింద్ రావు మాదిగ, రామకృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్లు పనులను పరిశీలించిన సర్పంచులు

**తిరువూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిట్టేల, ఆంజనేయ పురం గ్రామాలలో సీసీ రోడ్లు పనులను చిట్టేల గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు, ఆంజనేయపురం గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబరావు శనివారం పరిశీలించారు. ఉపాధి హామీ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్లుకు ఎస్సీ ఏరియాలో పనులు చేయుటకు తీర్మానాలు చేయించి ఇచ్చిన ఇరు గ్రామాల సర్పంచ్ లను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ సత్తార్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అమ్రిత సాయి పాలిటెక్నిక్ విద్యార్థులకు కేంబ్రిడ్జి ఇంగ్లీష్ అప్లికేషన్ యాప్




**కంచికచర్ల డిసెంబర్ 7 మేజర్ న్యూస్ :** అమ్రిత సాయి కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి అకడమిక్ ప్రోగ్రాంతో పాటు స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులో భాగంగా పాలిటెక్నిక్ విద్యార్థులకు కేంబ్రిడ్జి ఇంగ్లీష్ సమాచార యాప్‌ను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె.రామ మోహన్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన కేంబ్రిడ్జి యూనివర్సిటీ అసెస్మెంట్ అండ్ ప్రెస్ మెంబర్ పి. మల్లిఖార్జున నాయుడు మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా విద్యార్థులు ప్రస్తుత ఆంగ్ల పరిజ్ఞానాన్ని, తద్వారా లాంగ్వేజ్ స్కిల్స్ పెంపొందించుకోవచ్చునని తెలియ చేసారు. ఈ యాప్ ఇన్స్టాలేషన్, దీనిలోని కాన్సెప్ట్ నేర్చుకునే పద్దతిని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భం గా రామ మోహన్ రావు మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా స్వయంగా ట్రైనింగ్ పూర్తి చేసుకొని సర్టిఫికెట్ పొందినవారికి ఉద్యోగ అవకాశాలలో ప్రాధాన్యత ఉంటుందని, తద్వారా విజయాలు సాధించవచ్చునని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ టాపర్ వి.మీనాక్షికి టాబ్లెట్ పి సి తో పాటు ప్రశంసా పత్రాన్ని రామ మోహన్ రావు చేతుల మీదుగా అందచేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా ఆంగ్ల బాషా నైపుణ్యాన్ని స్వయం గా నేర్చుకోవటమే కాకుండా బాషా పరమైన నైపుణ్యాన్ని స్వయం గా అంచనా వేసుకోగల టెక్నాలజీ ఈ యాప్ లో ఉన్నదని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులు టెక్నికల్ గా సమర్ధవంతం గా ఉంటారని ఈ యాప్ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకుంటే ఉద్యోగాలు సాధించవచ్చునని తెలిపారు.

ఈ కార్యక్రమం లో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి, అన్ని విభాగాల అధిపతులు, కళాశాల కేంబ్రిడ్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ హేమ కృష్ణ శాస్త్రి,పాలిటెక్నిక్ ఇంచార్జి సిహెచ్. చిన్న వీరయ్య, ఎన్.భాను మూర్తి తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999